

అసైన్మెంట్ చట్ట సవరణ భూస్వాములకే లాభం

వ్యకాసం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

రాష్ట్ర క్యాబినెట్ తీసుకున్న అసైన్మెంట్ చట్ట సవరణ నిర్ణయం భూస్వాములకే మేలు చేకూరుస్తుందని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దడాల సుబ్బారావు అన్నారు. 2002 సంవత్సరం కన్నా ముందు ఇచ్చిన అసైన్మెంట్ పట్టాలను అమ్ముకోవచ్చనే సవరణ కొద్దో గొప్పో భూములున్న పేదలకి మరింత నష్టం చేస్తుందని వివరించారు. స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవన్‌లో బుధవారం తిరుపతి జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా దడాల సుబ్బారావు హాజరయ్యారు. ఏపీ కేబినెట్ నిర్ణయం పేదల వద్ద భూస్వాములు పాతిక్కో, పరక్కో పేదల వద్ద రాయించుకున్న పట్టాలు చెల్లుబాటు అయ్యేవిధంగా ఉందని



సమావేశంలో మాట్లాడుతున్న దడాల సుబ్బారావు

వాపోయారు. దరఖాస్తు భూములు అమ్మకూడదు, కొనకూడదని చట్టం చెబుతున్నా ప్రభుత్వం ఈ తరహా నిర్ణయం భూస్వాములకు మేలు చేకూర్చడమేనని మండిపడ్డారు. ఇలా అయితే పేదల చేతుల్లో సెంట్ భూమి కూడా మిగలదని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ ప్రభుత్వం అసైన్మెంట్ చట్టాన్ని నీరుగార్చకుండా అన్యాక్రాంతమైన 15 లక్షల ఎకరాల అసైన్మెంట్ భూములను తిరిగి పేదలకు అప్పజెప్పాలని డిమాండ్ చేశారు. పేదల భూముల్లో సాగునీటి బోర్లు, విద్యుత్ మోటార్లు పెట్టించగలిగితే, బ్యాంకు లోన్లు సబ్సిడీ విత్తనాలు, ఎరువులు అందించగలిగితే రాష్ట్రంలో పేదరికం సమస్య సమసి పోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వందవాసి నాగరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి బాలకష్ణ, అధ్యక్షులు రమణయ్య, ముత్యాలయ్య, గంధం మణి పాల్గొన్నారు.

తల్లీబిడ్డ సంక్షేమమే ప్రభుత్వ ముఖ్యఉద్దేశ్యం

జెడ్పి ఛైర్మన్ శ్రీనివాసులు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: తల్లీబిడ్డ సంపూర్ణమైన ఆరోగ్యంగా ఉండాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్య ఉద్దేశ్యమని జెడ్పి చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు పేర్కొన్నారు. బుధవారం ఉదయం జిల్లా సచివాలయం సమావేశం హాల్‌లో జిల్లా జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు, ఎమ్మెల్యే అరణి శ్రీనివాసులు, నగర పాలక సంస్థ మేయర్ అముద, జడ్పీ వైస్ చైర్‌పర్సన్ రమ్య, మహిళ సంక్షేమ జడ్పీ స్టాండింగ్ కమిటీ చైర్‌పర్సన్ భారతి, మహిళా సంక్షేమ, సాధికారత అధికారిణి నాగ శైలజలతో కలిసి వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా జడ్పీ చైర్మన్ మాట్లాడుతూ గర్భం దాల్చి నుండి ప్రసవం అయ్యే వరకు గ్రామస్థాయిలో 104వాహనం ద్వారా ఆరోగ్య పరీక్షలు, మందులు అందజేయడం జరుగుతుందని తెలిపారు. పిల్లలకు మంచి నాణ్యతతో కలిగిన పోషక విలువలతో కూడిన ఆహారం అంగన్వాడ్ కేంద్రాలలో పెట్టడం, ప్రభుత్వ పాఠశాలలో జగనన్న గోరుముద్ద పథకం ద్వారా మధ్యాహ్నం భోజనం పెట్టడం జరుగుతుందని తెలిపారు. గర్భవతులైన తల్లులు సంపూర్ణమైన ఆరోగ్యంతో కలిగి మంచి బిడ్డలకు జన్మనిచ్చి వారు దేశానికి ఉపయోగపడే విధంగా తీర్చిదిద్దాలన్నారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏదైతే లక్ష్యంతో తల్లిబిడ్డ ఇద్దరు ఉపయోగించుకోవాలన్నారు. ప్రభుత్వం మంచి నాణ్యత కలిగిన న్యూట్రిషన్ ఫుడ్ గర్భవతులకు, బాలింతలకు అందజేస్తుందని, దీన్ని ఉపయోగించుకొని సంపూర్ణమైన ఆరోగ్యంగా ఉండాలన్నదే ప్రభుత్వం ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. జిల్లాలో 2420 అంగన్వాడీ కేంద్రాలలో ఉన్న 7 నెలల నుండి మూడు సంవత్సరంలోపు 59,034 మంది పిల్లలు ఉన్నారని, 12,466 మంది గర్భవతులు, 11,340 మంది బాలింతలకు ఈ నెల నుండి నెలకు రెండు విడతలుగా 10 రకాల వస్తువులతో కలిగిన వైయస్సార్ సంపూర్ణ పోషణ కిట్టు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలకు వెళ్లి భోజనం చేయడం వల్ల కొన్ని ఇబ్బందులను గుర్తించిన ముఖ్యమంత్రి ఈనెల నుంచి గర్భవతులు, బాలింతల సౌకర్యార్థం ఇంటికే పోషక ఆహారం కిట్స్ పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్ ద్వారా 3 కేజీలు బియ్యం, కేజీ కందిపప్పు, వంట నూనె అర లీటర్, పాలు, వేరుశనగ చికీలు, రాగి పిండి, అటుకులు ఇస్తున్నట్లు తెలిపారు. ఐసిడిఎస్ నిర్మల సిడిపివోలు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.



అభిమానికి కష్టం వచ్చినా పవన్ స్పందించరేం?: మంత్రి ఆర్కేరోజా

ప్రజాశక్తి- నగరి: మొన్నటి వరకు మహిళల అక్రమ రవాణా, భార్యభర్తల మధ్య గొడవలు లాంటివి చేస్తున్నారు, డేటా ఎందుకు సేకరిస్తున్నారంటూ తానేదో మహిళలకు అండగా నిలుస్తున్నట్లు వలంటీర్లను ఆడిపోసుకున్న పవన్ కళ్యాణ్ డేటా కారణంగా ఎంతమంది మహిళలకు నేడు మంచి జరుగుతుందో తెలుసుకోవాలని మంత్రి ఆర్‌కె రోజా అన్నారు. బుధవారం నగరి పట్టణంలో విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. అర్హులను గుర్తించడానికి ఆ డేటా ఉపయోగపడటమే కాక నేడు సంపూర్ణ పోషణలాంటి పథకాలు గర్భవతులకు, బాలింతలకు అమలుచేయడానికి ఎంతో సహకరిస్తోందన్నారు. మహిళలకు న్యాయం చెయ్యడమే ధ్యేయంగా ఉన్నట్లు ప్రసంగాలు చేసే పవన్ వాస్తవంగా తన అభిమానికి అన్యాయం జరిగితే మిన్నకుండటంలో ఆంతర్యమేమిటన్నారు. నారాయణ సోదరుని భార్య తనను నారాయణ వేధిస్తున్నాడని ఆధారాలు చూపినా, తాను పవన్‌కళ్యాణ్ అభిమానినని తనకు న్యాయం చెయ్యాలని కోరినా పవన్



ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. ఆయన నారాయణను ఎందుకు నిలదీయలేక పోతున్నారన్నారు. నోరుంది కదా అని షూటింగ్ గ్యాప్‌లో వచ్చి వారాహి అన్న దేవత పేరుపెట్టుకున్న వాహనంపై చెప్పులేసుకొని గంతులేస్తే మహిళలు నమ్మే పరిస్థితి లేదన్నారు. నిజంగా మహిళకు అన్యాయం జరిగితే పవన్‌కళ్యాణ్ రాడని అభిమాని స్వంత విషయంలోనే తేలిపోయిందన్నారు. చంద్రబాబుకు ఎలక్షన్ ఫండ్, పవన్‌కళ్యాణ్‌కు ప్యాకేజి ఇస్తున్నారు కనుకే వారు నారాయణ తప్పుల గురించి స్పందించడం లేదని ఆరోపించారు. ఇన్ని తప్పులు వారు చేస్తున్నా పచ్చకామెర్ల వానికి లోకమంతా పచ్చగా కనిపించినట్లు చెడు ఆలోచనలున్న చంద్రబాబుకు, ఆయన దత్తపుత్రునికి, స్వపుత్రునికి ప్రభుత్వం చేసేవి తప్పుగానే అనిపిస్తుందన్నారు. వారు ఎన్ని మాట్లాడి ప్రజలను మభ్యపెట్టడానికి ప్రయత్నించినా ఆయాసం రావడం తప్ప వారికి ఒరిగేది ఏమీ లేదన్నారు.

ఎంబిఎ ఫలితాలలో..

విజయం బిజినెస్ స్కూల్ ముందంజ



ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: స్థానిక విజయం బిజినెస్ స్కూల్ శ్రీవెంకటేశ్వర యూనివర్సిటీ మార్చి నెల, 2023లో నిర్వహించిన ఎంబీఏ మొదటి సంవత్సరం మొదటి సెమిస్టర్ ఫలితాలలో 92 శాతం ఉత్తీర్ణత సాధించారని విజయం విద్యాసంస్థల అధినేత డాక్టర్ తేజోమూర్తి తెలిపారు. పరీక్షలకు హాజరైన 176మంది విద్యార్థులలో 162 విద్యార్థులు అన్ని సబ్జెక్ట్సులో ఉత్తీర్ణులు సాధించారని, వారిలో 95 మంది విద్యార్థులు డిస్టింక్షన్, మిగిలిన వారందరు ప్రథమ శ్రేణిలో పాస్ అయ్యారని తెలిపారు. ఈసందర్భంగా అకాడమిక్ డైరెక్టర్ శైలజామూర్తి విద్యార్థులను అభినందిస్తూ తమ విద్యార్థులు ఇటు అకాడమిక్ పరంగా, నిర్వహణ మెళకువలలో కూడా అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తూ విజయం విద్యాసంస్థల పేరు నిలబెడుతున్నారని అన్నారు. ఉత్తమప్రతిభ కనపరిచిన వారిలో వి.మనస్విని (8.02), కె హేమ (7.92), జెఎస్.భార్గవి (7.81), కె.హైమావతి (7.80), ఎస్.వినోద్ (7.82). ఎస్.ముస్తాఖ్ (7.75), జె.షీలా (7.72), ఎస్. మైమున్నీసా (7.72) గ్రేడ్ పాయింట్స్ సాధించారు. ఈసందర్భంగా విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.మురళికష్ణ, ఎంబిఏ విభాగ అధిపతి డాక్టర్ శేషగిరిరావు, కవిత, డాక్టర్ జయంత్, ఇతర అధ్యాపకులు అభినందించారు.

ఓటర్ల సర్వేకి సమయం పెంచాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: ఎన్నికల కమిషన్ ఆదేశానుసారం ఓటర్ లిస్ట్ జాబితాలో తప్పులను సరిదిద్దడానికి చేస్తున్న సర్వేకి సమయం పెంచాలని బుధవారం కలెక్టరేట్‌లో రాజకీయ పార్టీల సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్ లిస్ట్‌లో అనేక తప్పులు తడకగా ఉందని ఇప్పటికైనా సవరించడానికి చేస్తున్న ప్రయత్నం మంచిదే అయినప్పటికీ దేశవ్యాప్తంగా ఒకేసారి జరుగుతుండడంతో సర్వర్లు పూర్తిగా పనిచేయడం లేదని, సర్వర్లు పనిచేయకపోవడంతో జిల్లాలో అనేక మండలాల్లో బిఎల్వోలు పని కూడా ప్రారంభించలేదని, ఇప్పటికే 20 రోజులు పూర్తయింది కేవలం పది రోజులు మాత్రమే ఉందని మరి పదిరోజుల్లో ఎలా పూర్తిచేస్తారని అన్నారు. జిల్లాలో అనేక ప్రాంతాల్లో కొత్తకొత్త కాలనీలో ఏర్పాటు అయ్యాయని గతంలో ఓట్లు అడ్రస్ ఉన్నచోట ప్రస్తుతం అక్కడ లేకపోవడంతో ఓట్లు తొలగించే ప్రమాదం ఉందన్నారు. ప్రస్తుతం ఎక్కడ నివాసం ఉంటున్నారో అక్కడ వెంటనే డోర్‌నెంబర్లు కేటాయించి ఓటర్లు నమోదు చేయాలని తెలిపారు.

తిరుపతి ఇఎస్ఐ హాస్పిటల్ విస్తరించండి : ఎంపి



తిరుపతి సిటి : తిరుపతి ఇ.ఎస్.ఐ హాస్పిటల్‌ను విస్తరించాలని, సేవలు మరింత మెరుగు పరచాలంటూ తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి బుధవారం ఢిల్లీలో కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖా సెక్రటరీ ఆర్తి ఆహూజాను కలిశారు. ఈ సందర్భంగా 50 పడకలతో సేవలు అందిస్తున్న ఈ హాస్పిటల్ ను 100 పడకల హాస్పిటల్ గా విస్తరించడం తోపాటుగా ల్యాబ్, శస్త్ర చికిత్సల విభాగాలలోని పరికరాలను, మెషినరీని ఆధునీకరించాలని కోరారు, శ్రీసిటీ లో 100 పడకల హాస్పిటల్ మంజూరు చేసినందుకు కతజ్ఞతలు తెలియజేస్తూ నిర్మాణానికి సంబంధించిన పనులను వేగవంతం చేయాలనీ కోరారు. అలాగే నెల్లూరు జిల్లా సైదాపురం మండలం ఎం.ఎం.ఎల్.డబ్ల్యూ.ఓ పాఠశాల మరమ్మత్తుకు అవకాశం లేదని దానిని పునర్నిర్మించాలని కోరుతూ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత వలన విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని త్వరితగతిన ఉపాధ్యాయుల నియామకం చేయాలనీ కోరారు. దీనికి కార్మిఖ, ఉపాధి మంత్రిత్వ శాఖా సెక్రటరీ ఆర్తి ఆహూజా సానుకూలంగా స్పందించారని ఎంపీ గురుమూర్తి తెలియజేసారు.

బూత్ లెవల్ ఏజెంట్లను నియమించుకోండి : జెసి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు బూత్‌లెవల్ ఏజెంట్లను వెంటనే నియమించుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు పేర్కొన్నారు. బుధవారం ఉదయం జాయింట్ కలెక్టర్ సమావేశం హాల్‌లో డిఆర్‌ఓ ఎన్.రాజశేఖర్‌తో కలసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు వెంటనే బూత్ లెవల్ ఏజెంట్లను నియమించుకోవాలని చూచించారు. కొన్ని ప్రాంతాలలో జాబితాలివ్వడం జరిగిందని, పారదర్శకత కోసం మిగతా ప్రాంతాలలో కూడా వారి నియామకం చేసుకుంటే జాబితాలు అందజేయడం జరుగుతుందని అన్నారు. క్షేత్రస్థాయిలో ఓటర్ల ఎన్రోల్మెంట్ కార్యక్రమం పారదర్శకంగా జరగాలంటే బిఎల్ నియామకం తప్పనిసరి అన్నారు. క్షేత్రస్థాయిలో ఇంటింటికి బిఎల్‌ఓలతోపాటు బిఎల్‌ఏలు మాత్రమే వెళ్తారని అన్నారు. ఈనెల 21 వరకు ఈ కార్యక్రమం దేశవ్యాప్తంగా జరుగుతున్నందున కొన్ని కొన్ని చోట్ల ఆప్‌లోడ్‌లో సాంకేతిక సమస్యలు రావడం జరుగుతుందని, ఈ సమస్యలు పరిష్కారం కాకుంటే మాన్యువల్ ద్వారా వెరిఫికేషన్ జరుగుతుందని అన్నారు. రాజకీయ పార్టీలు ఓటర్ల జాబితాన్ని అడిగితే సాఫ్ట్‌కాపీ ఇవ్వడం జరుగుతుందని, అందులో ఓటర్లకు సంబంధించిన ఫోటోలు ఉండవు కాబట్టి ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మేరకు రుసుం చెల్లిస్తే లిస్టు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో సిపిఎం, సిపిఐ, కాంగ్రెస్, వైయస్సార్‌సిపి ప్రతినిధులతో పాటు ఎన్నికల సూపరిండెంట్ బ్యాల ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు

గృహనిర్మాణాలు 10వ తేదీ లోపు ప్రారంభించాలి

భూతగాదాలకు సంబంధించి తహశీల్దార్లు పరిష్కారం చూపాలి: జెసి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ఓటర్ లిస్టులో నిర్వహణ సమయంలో మార్పులు చేర్పుల్లో ఎటువంటి నిర్లక్ష్యం తగదని, అలా జరిగితే మూల్యం చెల్లించక తప్పదని జిల్లా జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు పేర్కొన్నారు. బుధవారం మధ్యాహ్నం కలెక్టరేట్ సమావేశం హాల్‌లో డిఆర్‌ఓ రాజశేఖర్‌తో పాటు వివిధ జిల్లా అధికారులతో కలిసి ఓటర్ జాబితా, గహనిర్మాణాలకు సంబంధించి సోక్‌పిట్లు, పాలవెల్లువలో రిజిస్ట్రేషన్ల, భూసమస్యలు, అంశాలపై తహశీల్దార్లు, ఎంపీడీవోలు, ఈవోపీఆర్డీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ వన్‌టైం సెటిల్మెంట్ కింద వచ్చిన గహనిర్మాణాలకు సంబంధించి పెండింగ్‌లో ఉన్నవి వెంటనే పూర్తి చేయాలని, ఈ రిజిస్ట్రేషన్ల కార్యక్రమంకు సంబంధించి ఎట్టి పరిస్థితుల్లోనూ పెండింగ్ ఉండకూడదని అన్నారు. అదేవిధంగా గహ సముదాయాలకు సంబంధించి స్లాబ్ వేయడం జరగగానే సోక్‌పిట్‌ల నిర్మాణం జరగాలని, అందుకు కావాల్సిన ప్రతిపాదనలు వెంటనే పంపాలని అన్నారు. ఆజాది కా అమత్ మహోత్సవ్ కార్యక్రమం ఆగస్టు 15తో ముగింపు కానున్నదని, ఈ సందర్భంగా ఈనెల 10 లోగా, గ్రామ సచివాలయాల వద్ద 75 మొక్కలు నాటి, ఆ గ్రామ చరిత్రను తెలిపేలా శిలాఫలకం ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జీవో నెంబర్ 84 ప్రకారం సివిల్ తగాదాలు ఉంటే వాటికి పరిష్కారం చూపాలని, మండల అధికారులు అవసరమైతే చొరవ చూపి భూవ్యవహారంలో ఎటువంటి తగాదాలు లేకుండా పరిష్కారం చేయాలన్నారు. జగనన్న పాల వెల్లువ కార్యక్రమంలో శాంతిపురం రామకుప్పం వి.కోట మండలాలలో రిజిస్ట్రేషన్‌లు పూర్తి చేయాలని, చేయూత, ఆసరా పథకం ద్వారా లబ్ధిపొందిన లబ్ధిదారులకు, బ్యాంకు లింకేజీతో పాడి పశువులు కావాలనే వారికి సంబంధించి రిజిస్ట్రేషన్ చేయించాలన్నారు. పాడి పశువులను కొనుగోలు చేయించడం ద్వారా వారికి ఆర్థిక అభివద్ధికి తోడ్పడాలన్నారు. ఆడుదాం ఆంధ్ర కార్యక్రమానికి సంబంధించి సచివాలయ పరిధిలో ఆటలకు సరిపోయేంత మైదానాలు ఉన్నాయా లేదా అని నివేదికలను వెంటనే పంపాలన్నారు. శాశ్వతంగా భూతగాదాలను పరిష్కరించేందుకు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వామిత్వా కార్యక్రమం వేగవంతంగా నిర్వహించాలని అన్నారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో ప్రభాకర్ రెడ్డి, డ్వామా పిడి గంగాభవాని, డిఆర్డిఏ పిడి తులసి, ఐసిడిఎస్పిడి నాగశైలజ, డిపిఓ లక్ష్మి, హౌసింగ్ పీడీ పద్మనాభం, పశుసంవర్ధక శాఖ జేడి ప్రభాకర్, డిఎస్‌డిఓ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు

కొత్తూరు దళితులకు ఇంటి స్థలాలివ్వాలి : సిపిఎం

ప్రజాశక్తి - కెవిబిపురం : కెవిబిపురం మండలం కొత్తూరు దళితులు, గిరిజనులకు ఇంటిస్థలాలు ఇవ్వాలని సిపిఎం ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం వద్ద రిలే నిరాహారదీక్షను ఆ పార్టీ కార్యదర్శివర్గ సభ్యులు దాసరి జనార్ధన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నాలుగేళ్లుగా అనేక పర్యాయాలు ధర్నాలు, ఆందోళనలు చేసినా, అర్జీలు ఇచ్చినా నేటికీ ఇళ్లస్థలాలివ్వలేదన్నారు. కలెక్టర్ కార్యాలయంలోనూ అనేకమార్లు ఫిర్యాదు చేశామని చెప్పారు. ఇంటిస్థలాల కోసం అర్జీ పెట్టుకున్న 90 రోజుల్లోనే ఇస్తామని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చెబుతారని, ఆచరణలో ఏళ్లు గడుస్తున్నా ఇవ్వడం లేదని విమర్శించారు. మండల కార్యదర్శి నాగలాపురం నాగరాజు మాట్లాడుతూ అనేకమార్లు అర్జీలు ఇచ్చినా విఆర్‌ఓ చిత్తశుద్ధిగా సమస్యను పరిష్కరించడం లేదన్నారు. ఇంటి స్థలాల సమస్య పరిష్కారం అయ్యేంత వరకూ ఆఫీసు ముందు రిలే దీక్ష కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐద్వా మండల కార్యదర్శి వరలక్ష్మి, కొత్తూరు మహిళలు నీలావతి ,కమల, ప్రమీల, వనజ, మమత, శిరీష, సుబ్బరత్నమ్మ, మస్తానయ్య, కుమారి, కవిత, శకుంతల, సక్కమ్మ, సీనమ్మ, సుమలత, సుబ్రహ్మణ్యం ,సుబ్బమ్మ, ఊహ పాల్గొన్నారు.



తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన

పారిశుధ్య పనుల తనిఖీ



పారిశుధ్య పనులను తనిఖీ చేస్తున్న నగర కమిషనర్

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: నగరంలోని 29వ వార్డు పరిధిలో జరుగుతున్న పారిశుధ్య పనులను నగర కమిషనర్ డాక్టర్ జె.అరుణ బుధవారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వార్డు పరిధిలో రెడ్డి అండ్ రెడ్డి కాలనీలోని వీధుల్లో జరుగుతున్న పారిశుధ్య పనులను తనిఖీ చేసి పారిశుధ్య కార్మికులతో మాట్లాడారు. పారిశుధ్య పనులు చేసేటప్పుడు నగరపాలక సంస్థ అందించిన చేతికి గ్లౌజులు, యూనిఫామ్, ఆప్రాన్, మాస్క్, ఐడి కార్డ్ కచ్చితంగా ధరించాలని పారిశుధ్య కార్మికులకు చెప్పారు. ప్రతి ఇంటికి వెళ్ళినప్పుడు చెత్త డబ్బాలను ఉపయోగించాలని, వ్యర్థాలను తడి, పొడిగా వేరుచేసి అందించేలా అవగాహన కల్పించాలన్నారు. అనంతరం కాలనీ పరిధిలో మురుగునీటి కాలువలను పరిశీలించారు. వీధుల్లో పిచ్చిమొక్కలు తొలగించాలని, పారిశుధ్య పనులు మరింత పక్కాగా నిర్వహించాలని పారిశుధ్య పర్యావరణ కార్యదర్శిని ఆదేశించారు. సానిటరీ ఇన్స్పెక్టర్ చిన్నయ్య పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్‌గా రమేష్ బాబు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తి మున్సిపల్ కమిషనర్‌గా రమేష్ బాబు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన కమిషనర్ రమేష్ బాబును పలువురు అభినందించారు. టెంపుల్ టౌన్‌ను సమగ్ర అభివద్ధి చేసేలా కషి చేస్తామని కమిషనర్ రమేష్ బాబు తెలిపారు. ఆత్మకూరు మున్సిపాలిటీ నుంచి బదిలీపై వచ్చిన రమేష్ బాబు బుధవారం ఉదయం బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుత కమిషనర్ బాలాజీ నాయక్ నూతన కమిషనర్ రమేష్ బాబుకు బాధ్యతలను అప్పగించారు.

నాటక రంగానికి జీవం బళ్ళారి రాఘవ

తిరుపతి సిటి : నాటకరంగానికి బళ్లారి రాఘవ జీవం పోశారని రాయలసీమ రంగస్థలి అధ్యక్షులు గుండాల గోపీనాథ్ అన్నారు. తెలుగు నాటక రంగాన్ని ప్రపంచ దేశాల్లో చాటిచెప్పిన నాటక రంగ పితామహుడని కొనియాడారు. బళ్లారి రాఘవ 143 జయంతి సందర్భంగా తిరుపతి రాయలసీమ రంగస్థలి కార్యాలయంలో ఆయన చిత్రపటానికి నివాళి అర్పించారు. గోపీనాథ్‌రెడ్డి మాట్లాడుతూ రంగస్థలంపై నటించుకానీ, జీవితంలో నటించకు అని కళాకారులకు నెల జీతాలు ఇచ్చి పోషించిన గొప్ప మహనీయుడని అన్నారు. ఈ కార్యక్రమంలోకార్యదర్శి కే ఎన్ రాజా, విద్వాన్ కస్పా పద్మనాభన్, చంద్రబాబు నాయుడు, కే సుబ్రహ్మణ్యం రెడ్డి, కేశవులు రెడ్డి, సాంబోలు హరినాథ్, సుబ్రహ్మణ్య రెడ్డి పాల్గొన్నారు.

గణిత ఒలంపియాడ్ ఛాలెంజ్‌లో

అనిరుద్‌కు వెండి పతకం

తిరుపతి సిటీ : జూలై 27వ తేదీన సింగపూర్ లో జరిగిన అంతర్జాతీయ గణిత ఒలంపియాడ్ చాలెంజ్ ఫలితాలలో అనిరుద్ శ్రీరామ్ రాజా ఉత్తమ ప్రతిభను కనబరిచి వెండి పతకం సాధించారు. అంతర్జాతీయ వేదికపై చిన్న వయసులోనే తెలుగు వాడి సత్తాను చాటాడు. ఆ విద్యార్థిని తన తల్లిదండ్రుల సమక్షంలో జిల్లా ఎస్పీ పి. పరమేశ్వర రెడ్డి శాలవతో ఘనంగా సన్మానించి అభినందించారు. ఎస్‌పి మాట్లాడుతూ అనిరుద్ శ్రీరామ్ రాజా ఆసక్తిని గుర్తించిన అతని తల్లిదండ్రులు సాకేత్ రామ్, అంజన శ్రావణి పదును పెట్టి ప్రోత్సహించడం వల్లే సింగపూర్లో జరిగిన అంతర్జాతీయ వేదికపై భారతదేశానికి ప్రాతినిధ్యం వహించి, వెండి పతకాన్ని సాధించి, మువ్వన్నెల జెండాను రెపరెపలాడించారన్నారు.

ఎండియు ఆపరేటర్లు నిరసన

పాకాల : డబుల్ డెక్కర్ ఫింగర్ ప్రింట్లు పని చేయడం లేదని తహశీల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఎండియు ఆపరేటర్లు బుధవారం నిరసన తెలిపి వినతిపత్రం అందజేశారు. ఎండియు ఆపరేటర్లు బంగారు గోపి, రమేష్‌రెడ్డి మాట్లాడుతూ గతనెల నుంచి ప్రజలకు సరఫరా చేస్తున్న బియ్యం, చక్కెర, రాగులు సరఫరా చేయడానికి ప్రజలు రెండుసార్లు వేలిముద్ర వేయాల్సిన పరిస్థితి వల్ల వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. పల్లెల్లో ఒకరోజు జరిగే పని మూడు రోజులు పడుతుందన్నారు. సమస్య పరిష్కరించకపోవడం వల్ల తమకు వచ్చే వేతనం దినసరి కూలీలకే సరిపోతుందన్నారు. లబ్దిదారుల నుంచి వ్యతిరేకత రాక ముందే రెవెన్యూ అధికారులు సమస్యను పరిష్కరించాలని కోరారు.

యువతను సదిశలో నడపడానికే 'ఆడుదాం ఆంధ్ర'



ప్రజాశక్తి- నగరి: యువతను సదిశలో నడపడానికే 'ఆడుదాం ఆంధ్ర' టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు ఎంఈవో నమశ్శివాయం తెలిపారు. టోర్నమెంట్ నిర్వహణలో భాగంగా ఆయన స్థానిక వెలుగు కార్యాలయంలో బుధవారం సచివాలయ కార్యదర్శులు, పీడీలు, పీఈటీలతో సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 17 సంవత్సరాల, ఆపై వయసు గల వారికి అన్ని గ్రామాలు, వార్డు సచివాలయాల స్థాయి నుండి 'ఆడుదాం ఆంధ్ర' టోర్నమెంట్ను నిర్వహిస్తున్నామన్నారు. అక్టోబర్ 2 గాంధీ జయంతి నుండి ఈ టోర్నమెంట్ను నిర్వహించడానికి ప్రభుత్వం సంకల్పిం చిందన్నారు. ఇందులో భాగంగా ఐదు వేర్వేరు దశల్లో ప్రతి గ్రామ, వార్డు సెక్రటేరియట్లో ఐదు కాంపిటీటివ్, మూడు నాన్- కాంపిటేటివ్ క్రీడలు యువతీ యువకుల కోసం నిర్వహిస్తామన్నారు. గ్రామ, వార్డు సచివాలయ పరిధిలో గెలిచిన జట్లు మండల, నియోజకవర్గం, జిల్లా, రాష్ట్ర స్థాయిలో పోటీ పడతాయన్నారు. యువతను క్రీడలలో పాల్గొనేలా ప్రోత్సహించడం, ఆరోగ్యకరమైన జీవనశైలి అవలంబించేలా చేయడం, చెడు అలవాట్లకు దూరంగా ఉంచి మంచి అలవాట్లను అలవరుచుకునేలా జీవన నాణ్యతను మెరుగుపరచడం 'ఆడుదాం ఆంధ్ర' టోర్నమెంట్ ప్రధాన లక్ష్యమన్నారు. ఈ క్రీడల నిర్వహణలో అందరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. ఎస్జీఎఫ్ కార్యదర్శి సురేష్ బాబు, నగరి మండల సీనియర్ పీడీ ఎన్.మణి, తదితరులు పాల్గొన్నారు.

మరుగుదొడ్ల నిర్మాణం

ప్రజాశక్తి-సోమల: మండలంలోని జగనన్న లేఔట్లలో గహనిర్మాణాలు చేపట్టిన లబ్ధిదారులు ఉపాధి హామీ పథకం ద్వారా మరుగుదొడ్ల నిర్మాణాన్ని చేపట్టాలని ఈ అవకాశాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఏపీవో దినకర్ తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక శ్రీ శక్తి భవన్లో ఉపాధి హామీ సిబ్బందితో సమావేశాన్ని నిర్వహించారు. జగనన్న లేఅవుట్లలో లబ్ధిదారులు మరుగుదొడ్లను ఉపాధి హామీ పథకం ద్వారా నిర్మించుకొని తద్వారా బిల్లులు చేసుకొని ప్రతిఒక్కరూ మరుగుదొడ్లను సద్వినియోగం చేసుకునే విధంగా జిల్లా అధికారుల ఆదేశాల మేరకు సిబ్బందికి తెలియజేశారు. మండలంలో 205 మరుగుదొడ్లు నిర్మించుకునే అవకాశం ఉందని ఉపాధి సిబ్బంది ప్రతి లబ్ధిదారుడికి విషయాన్ని చేరవేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఈ రెడ్డప్ప, టెక్నికల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

నాడు- నేడు పనుల పరిశీలన



ప్రజాశక్తి-నగరి: మండలంలో నాడు- నేడు పథకంలో చేపడుతున్న పనులను జిల్లా విద్యాశాఖ అధికారి విజయేంద్రరావు, అదనపు ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ వెంకట రమణారెడ్డి బుధవారం పరిశీలించారు. నాడు- నేడులో భాగంగా పూర్తయిన 10 పాఠశాలలను, పెయింటింగ్ పనులు జరుగుతున్న కొన్ని పాఠశాలలను పరిశీలించిన వారు త్వరగా పాఠశాలలను విద్యార్థులకు అందుబాటులోకి తేవాలన్నారు. జరుగుతున్న పనుల వివరాలు ఎప్పటికప్పుడు ఆన్లైన్లో పొందుపరచాలన్నారు. ఎంఈవో నమశ్శివాయం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, క్లస్టర్ రిసోర్స్ పర్సన్లు పాల్గొన్నారు.

తిరుపతి నుంచి కువైట్కు విమాన సర్వీసు ఏర్పాటు చేయాలి




ప్రజాశక్తి-పుంగనూరు: రాయలసీమ జిల్లాల నుంచి ఉపాధి, ఉద్యోగాల కోసం కువైట్, గల్ఫ్ దేశాలకు వెళ్లే వారికోసం తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి నేరుగా విమాన సర్వీసు నడపాలని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియాను భారత చైతన్య యువజన పార్టీ జాతీయ అధ్యక్షులు బి.రామచంద్ర యాదవ్ కోరారు. బుధవారం కేంద్ర మంత్రిని ఢిల్లీలో కలిసి రామచంద్ర యాదవ్ వినతిపత్రం అందజేశారు. చాలాకాలంగా రాయలసీమ, నెల్లూరు జిల్లా నుంచి కువైట్కి వెళ్లాలంటే చెన్నై, బెంగళూరు ఎయిర్ పోర్టు నుంచి వెళ్లాల్సి రావడం చాలా ఇబ్బందిగా ఉందన్నారు. అధిక సమయం, ధన ప్రయాసలతో గల్ఫ్ దేశాలకు ఉపాధి కోసం వెళ్లేవారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కొన్ని సందర్భాల్లో సకాలంలో ఎయిర్ పోర్టుకు చేరుకోలేక విమాన ప్రయాణం వాయిదా పడిన సంఘటనలు ఉన్నాయని తెలిపారు. చిత్తూరు, కడప, అన్నమయ్య, తిరుపతి, అనంతపురం, సత్యసాయి, ప్రకాశం జిల్లాలోని గల్ఫ్ ప్రయాణికులకు తిరుపతి నుంచి నేరుగా విమానం ఉంటే ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది. కావున వెంటనే తిరుపతి నుంచి కువైట్కు విమానం నడిపేలా చర్యలు తీసుకోవాలని రామచంద్ర యాదవ్ కోరారు.

వి.కోట లయన్స్ క్లబ్ అధ్యక్షులుగా లోకేష్



ప్రజాశక్తి-వి.కోట: వికోట మండలం లయన్స్ క్లబ్ నూతన పాలకవర్గం లోకేష్ అధ్యక్షులుగా బుధవారం పదవీబాధ్యతలు స్వీకరించారు. స్థానిక ప్రైవేట్ కళ్యాణ మండపంలో లయన్ సురేంద్ర గౌడ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఫౌండర్ అధ్యక్షుడు లయన్ నాగేంద్ర మాట్లాడుతూ వీకోట మండలంలో గత మూడు సంవత్సరాలుగా అంచెలంచెలుగా లయన్స్ క్లబ్ తన సేవలను ప్రజలకు అందిస్తోందన్నారు. మండలంలో సొంత భవనం నిర్మాణానికి వివిధ సేవాకార్యక్రమాల కోసం జడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, ఎమ్మెల్యే వెంకట గౌడ, ఎంపీపీ యువరాజ్ సహకారంతో స్థలాన్ని సేకరించామని తెలిపారు. రాబోవు కాలంలో జిల్లాలో మండలానికి ప్రత్యేక స్థానం తీసుకొచ్చే విధంగా సేవాకార్యక్రమాలు నిర్వహిస్తామని నూతన అధ్యక్షులు లోకేష్ తెలిపారు. అనుభవజ్ఞులు యువకుల కలయికతో ఏర్పడిన లయన్స్ క్లబ్ మరింత అభివద్ధి పథంలో ముందుకు వెళ్లాలని వక్తలు పిలుపునిచ్చారు. లయన్స్ క్లబ్ కార్యదర్శిగా బివి మంజునాథ్, కోశాధికారిగా శబరీష్ ఎన్నికయ్యారు. నూతన పాలకవర్గానికి వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన లయన్స్ క్లబ్ సభ్యులు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వికలాంగులకు లయన్స్ క్లబ్ ద్వారా నిత్యావసర సరుకులు అందజేశారు. కార్యక్రమంలో లయన్స్క్లబ్ సభ్యులు సురేంద్ర గౌడ తుకారం, రంగనాథ్, బాలగురునాథ్, లాభూరాం, తమీం ఖాన్, ధీరజ్ పాల్గొన్నారు.

పాడి రైతులకు రాయితీ యంత్రాల పంపిణీ



ప్రజాశక్తి-బంగారుపాళ్యం: పాడిరైతులకు రాయితీతో యంత్రాలు పంపిణీ చేస్తున్నట్టు పూతలపట్టు శాసనసభ్యులు ఎమ్మెస్ బాబు తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని పశువైద్య కేంద్రంలో పాడి రైతులకు యంత్రాలు పంపిణీ కార్యక్రమం ఏడి విజయ్మోహన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పూతలపట్టు శాసనసభ్యులు ఎమ్మెస్ బాబు మాట్లాడుతూ మండలానికి 74 చాఫ్ కట్టర్లు వచ్చాయని, మొత్తం దీని విలువ రూ.33,870లని, ప్రభుత్వం రాయితీ రూ.13,585లకు మంజూరు చేస్తున్నదని తెలిపారు. పాడి రైతులు రూ.20,382తో ఈ యంత్రాలను కొనుక్కోవాలని వీటి వలన పాడి రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పాలకూర రామచంద్రారెడ్డి, ఎంపీపీ అమరావతి, జడ్పిటిసి సోమశేఖర్, మండల కోఆప్షన్ నెంబర్ ఫిరోజ్ అహ్మద్, సర్పంచులు శ్రీనివాసులు, సుబ్రహ్మణ్యం, జెడి ప్రభాకర్, రైతులు పాల్గొన్నారు.

టీటీడీ లడ్డూ తయారీకి ప్రకృతి వ్యవసాయ బెల్లం



ప్రజాశక్తి-ఎస్ఆర్ పురం: తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డు ప్రసాదం తయారీ కోసం ప్రకృతి వ్యవసాయంలో పండించిన చెరకుతో తయారు చేసిన బెల్లాన్ని రైతుల దగ్గర నుండి సేకరించి తిరుమలకి తరలించడం జరిగిందని చిత్తూరు డిపిఎం వాసు అన్నారు. బుధవారం ఎస్ఆర్ పురం మండలంలోని మంగుంట గ్రామంలోని ప్రకతి వ్యవసాయ రైతులు గత మూడు సంవత్సరాలుగా వారి సొంత పొలంలో ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో పండించిన చెరకుతో తయారైన బెల్లాన్ని గత సంవత్సరం నుండి మట్టి నమూనాలు, ఉత్పత్తులు నమూనాలు సేకరించి (ఐటిసి ల్యాబ్) ముఖాంతరం పరీక్షలు నిర్వహించి రసాయన రహిత ఉత్పత్తులుగా (పిజిఎస్) ద్వారా గుర్తింపు పొందిన దానిని ఆర్వైఎస్ డిపిఎం వాసు మార్కెటింగ్ డిఎం.పరమేశ్వర్ సహకారంతో రాష్ట్రస్థాయి మార్కెటింగ్ ఎన్ఎఫ్ఏ శ్రీనాథ రెడ్డి పర్యవేక్షణలో ఆర్బికే సిబ్బంది ఢిల్లీ ప్రసాద్ ఆధ్వర్యంలో 9 టన్నుల బెల్లాన్ని బుధవారం తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డు ప్రసాదానికై తరలించారు. ప్రకృతి వ్యవసాయ సిబ్బంది జడ్పిటిసి ప్రసాదరెడ్డి పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ప్రకతి వ్యవసాయ రైతులు శేషాద్రి రెడ్డి, జయచంద్ర రెడ్డి సుబ్రమణ్యం రెడ్డి తదితరులు పాల్గొన్నారు

వైసీపీలో యాదవులకు గుర్తింపు: మంత్రి



ప్రజాశక్తి-పుంగనూరు: రాష్ట్రంలో వైయస్సార్ కాంగ్రెస్పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచే యాదవులకు మంచి గుర్తింపు లభించిందని రాష్ట్ర పౌరసరఫరాల శాఖమంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. కప్పంరెడ్డిపల్లి సమీపంలో ఉన్న కప్పని ఆలయాన్ని బుధవారం సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ముడా చైర్మన్ యాదవ్, మనీ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మంత్రి మాట్లాడుతూ వైయస్సార్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాతనే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న యాదవులకు రాజకీయాలలో సముచిత స్థానం దక్కిందన్నారు. చిత్తూరు నుండి పలువురు యాదవులకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి రాష్ట్ర పదవులు ఇవ్వడంతో పాటు ఎమ్మెల్సీలుగా ఇవ్వడం జరిగిందన్నారు. పుంగనూరు ప్రాంతంలో యాదవ సంక్షేమ మహాసభ ఈనెల 14వ తేదీన నిర్వహించబడునని నియోజవర్గపరిధిలో ఉన్న యాదవులంతా తరలివచ్చి సభను చేయాలని కోరారు. రాబోయే 2024 ఎన్నికల్లో కూడా వైయస్సార్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని జోష్యం చెప్పారు. కార్యక్రమంలో యాదవ సంఘం గౌరవాధ్యక్షులు రెడ్డప్ప రెడ్డి, ఎర్రప్ప, చంద్రారెడ్డి యాదవ్, కౌన్సిలర్ నరసింహులు యాదవ్, చిన్న రెడ్డప్ప యాదవ్, గంగిరెడ్డి యాదవ్ ,సుబ్బన్న యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా యాగాతమ్మ తిరనాళ్లు

ప్రజాశక్తి-నగరి: మండలంలోని మాంగాడు గ్రామంలో యాగాతమ్మ తిరనాళ్లు వైభవంగా జరిగింది. బుధవారం యాగాతమ్మ ఆలయం వద్ద తిరనాళ్ల ఏర్పాట్లు ఊపందుకున్నాయి. ప్రత్యేకంగా అలంకరించిన ప్రభలో యాగాతమ్మను అలంకరించి ఉంచారు. మంత్రి ఆర్కేరోజా ఉదయం యాగాతమ్మ తిరనాళ్లకు హాజరయ్యారు. యాగాతమ్మను దర్శించుకున్న మంత్రి అర్చనలు చేయించుకొని ప్రసాదాలు స్వీకరించారు. వైస్ఎంపీపీ డిల్లి, పీఏసీఎస్ చైర్మన్ తిరుమలరెడ్డి, సర్పంచ్ నరసింహులు, నాయకులు శ్రీనివాసులు రెడ్డి, గోవిందరెడ్డి, సురేష్, నాగయ్య నాయుడు, దాము నాయుడు, శ్రీనివాసరాజు, జ్యోతి, శేఖర వర్మ, కె.బాలాజీ పాల్గొన్నారు.

రేణుక ఎల్లమ్మ వేషంలో సిద్ధులు



ప్రజాశక్తి-సోమల: మండలం ఎస్.నడింపల్లి పంచాయతీ కరకమంద గ్రామంలో మంగళ, బుధ వారాలలో నిర్వహించిన కొలుపు దేవర్లు అత్యంత వైభవంగా భక్తుల కోలాహాల మధ్య బుధవారం ముగిసాయి. మంగళవారం రాత్రి రేణుక ఎల్లమ్మ ఉత్సవ విగ్రహాన్ని గ్రామంలో ఊరేగించగా కత్తి సాములు డబ్బులు భజ నల మధ్య అత్యంత కోలాహలం గా కార్యక్రమాన్ని నిర్వహించారు. బుధవారం రేణుక ఎల్లమ్మ వేషదారులతో ఉన్న సిద్దులను గ్రామంలోకి ఆహ్వానించి ప్రత్యేక పూజలను నిర్వహించి కొలుపు దేవర్లను ఘనంగా నిర్వహించారు.

జగనన్న ప్రభుత్వంలో సంక్షేమ పాలన: ఎమ్మెల్సీ



ప్రజాశక్తి-శాంతిపురం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో సంక్షేమ పాలన కొనసాగుతోందని ప్రజలు ప్రశాంతంగా జీవిస్తున్నారని అన్నారు. బుధవారం ఆయన మండల పరిధిలోని బాకల పంచాయతీలో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎమ్మెల్సీ ప్రజలతో మాట్లాడుతూ ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను ప్రతిపక్ష నేతలు విమర్శించడం దారుణం అన్నారు. ప్రజారంజక పాలన సాగిస్తున్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి ప్రజలే ప్రభువులని వారి అండదండలే 95 శాతం ఉన్నాయన్నారు. జగన్మోహన్ రెడ్డిపై విరుచుకుపడుతున్న ప్రతిపక్షాలు గతంలో తాము ప్రజలకు ఏం చేశామో ఒకసారి ఆత్మ విమర్శ చేసుకోవాలని పేర్కొన్నారు. అనంతరం ప్రభుత్వ సంక్షేమ బుక్లెట్లు లబ్ధిదారులకు అందించి వారు ప్రభుత్వం నుండి పొందిన లబ్ధిని తెలియజేస్తూ ప్రభుత్వానికి అండగా నిలబడాలని కోరారు. కార్యక్రమంలో జడ్పిటిసి ఎస్.శ్రీనివాసులు, ఎంపీపీ కే.వసుంధర కోదండరెడ్డి, మండల కన్వీనర్ బుల్లెట్ దండపాణి, వైస్ ఎంపీపీ టీవీ పట్టాభి, కోఆప్షన్ సభ్యుడు బి.నిసార్, రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ వి పెద్దన్న, అటవీశాఖ డైరెక్టర్ జెఎం.కష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

అందించే ప్రతి పథకం పారదర్శకం: మంత్రి



నగరిలో గర్భిణులకు పోషక కిట్లను పంపిణీ చేస్తున్న రోజా

ప్రజాశక్తి-నగరి: అందించే ప్రతి పథకం పారదర్శకమని రాష్ట్రపర్యాటక, సాంస్కతిక, యువజన సర్వీసుల, క్రీడాశాఖ మంత్రి ఆర్కేరోజా అన్నారు. బుధవారం నగరి మున్సిపాలిటీ, చింతలపట్టెడ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో వైఎస్సార్ సంపూర్ణ పోషణలో భాగంగా ఏర్పాటు చేసిన టేక్హెూం రేషన్ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. 611 మంది గర్భిణులకు, 437 మంది బాలింతలకు సంపూర్ణ పోషణ కిట్లు అందించారు. కార్యక్రమంలో ఆర్డీవో సుజన, సీడీపీవో కృష్ణవేణి, మున్సిపల్ చైర్మన్ పీజీ నీలమేఘం, వైస్చైర్మన్ బాలన్, తహసీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ వెంకట్రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఆర్ పురం: వైయస్సార్ సంపూర్ణ పోషణ ఆహార కిట్లు గర్భవతులు బాలింతలకు ఉపయోగకరంగా ఉంటుందని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి పద్మ సునంద అన్నారు. ఎంపీడీవో కష్ణయ్య, ఎస్ఆర్ పురం డాక్టర్ పల్లవి ఆధ్వర్యంలో మండల కేంద్రమైన శ్రీ శక్తి భవనంలో బుధవారం వైయస్సార్ సంపూర్ణ పోషణ రేషన్ కిట్లను పంపిణీ చేశారు. నాయకులు జనార్ధన్, హరిరెడ్డి బాబు, అంగన్వాడీ పాల్గొన్నారు.

శాంతిపురం: తల్లీబిడ్డల క్షేమం కోసం, బాలింతలకు, గర్భిణుకుల సంపూర్ణపోషణ పథకం కిట్లు అందజేయడం జరుగుతుందని ఎమ్మెల్సీ కెఆర్జె. భరత్ అన్నారు. బుధవారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా సంపూర్ణ పోషణ పథకాన్ని ప్రారంభించిన అనంతరం మండల సచివాలయ కేంద్రంలో ఎమ్మెల్సీ భరత్ చేతుల మీదుగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో జడ్పిటిసి ఎస్ శ్రీనివాసులు, ఎంపీపీ వసుంధర కోదండరెడ్డి, మండల కన్వీనర్ పాల్గొన్నారు

వి.కోట: గర్భవతులు బాలింతలకు ప్రభుత్వం అందిస్తున్న వైయస్సార్ సంపూర్ణ పోషణ టేక్ హోమ్ రేషన్ పంపిణీ చంటి పిల్లలకు , తల్లులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఎంపీపీ యువరాజు తెలిపారు. మండల కేంద్రంలోని శ్రీశక్తి భవనంలో బుధవారం వైయస్సార్ సంపూర్ణ పోషణ రేషన్ను ఆయన పంపిణీ చేశారు. ఎంఆర్ఓ చిట్టిబాబు, ఎంపీడీవో మహేష్, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, అంగన్వాడీలు పాల్గొన్నారు.

బంగారుపాళ్యం: వైయస్సార్ సంపూర్ణ పోషణను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ అమరావతి అన్నారు. బుధవారం మండల కార్యాలయంలో గర్భవతులకు బాలింతలకు చిన్న పిల్లలకు పౌష్టికాహారం పంపిణీ కార్యక్రమం ఐసిడిఎస్ సిడిపిఓ వాణిశ్రీదేవి ఆధ్వర్యంలో నిర్వ హించారు. ఏఎంసీ చైర్మన్ సోమశేఖర్ పాల్గొన్నారు.

కార్వేటినగరం: మహిళల అభివృద్ధికే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి పెద్దపీట వేశారని ఎంపీపీ లతబాలాజీ అన్నారు. బుధవారం వెలుగు కార్యాలయంలో వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లను సీడీపీవో పద్మ సునంద ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. సిడిపిఓ పద్మసునంద, ఎంపీపీ లతబాలాజీ, సర్పంచ్ ధనంజయ వర్మ పాల్గొన్నారు.

గంగవరం: మండలం ప్రజాపరిషత్ కార్యాలయంలో వైయస్సార్ సంపూర్ణ పోషణ పథకం కింద టేక్ హోమ్ రేషన్ పంపిణీ కార్యక్రమాన్ని జడ్పిటిసి సభ్యురాలు పార్వతి చంద్ర ప్రారంభించారు. గర్భిణులు, బాలింతలకు పోషకాహార కిట్లను అందించారు. ఎంపీడీవో తాజ్ మస్రూర్, తహశీల్దార్ అమర్నాథ్, ఐసిడిఎస్ సూపర్వైజర్లు పాల్గొన్నారు.

గంగాధర నెల్లూరు: తల్లీబిడ్డ ఆరోగ్యకరమైన జీవితానికి పౌష్టికాహారం తీసుకోవడంతోనే సాధ్యమవుతుందని ఎంపీపీ అనిత, ఎంపీడీవో శ్రీదేవి అన్నారు. గంగాధరనెల్లూరు ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం ఐసిడిఎస్ శాఖ ఆధ్వర్యంలో పలువురు గర్భవతులు, బాలింతలకు పౌష్టి కాహారం కిట్స్ పంపిణీ చేశారు. తహశీల్దార్ ఇన్బనాథన్, గంగాధర నెల్లూరు సర్పంచ్ సుబ్రమణ్యం, మండల వైస్ఎంపీపీ హరిబాబు, డాక్టర్ షర్మిల తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE OF PALAMANER
I.A.No. 283 OF 2022, O.S.NO. 146 OF 2020
BETWEEN:
P. Janakamma @ P. Janaki ...Petitioner/Plaintiff
And:
K. Sankar Reddy & another ....Respondents/Defendants
Address of Respondents :
1). K. Sankar Reddy, S/o K. Sreeramulu Reddy,
2). K. Lakshmidevi W/o K. Sankar Reddy,
Both ate residing at Door No.25-731D, Rangapuram, MBT Road, Palamaner Town & Mandal.

Summons to the Respondents

Take summons that the above named Petitionr/ Plaintiff has filed the above Petition against you, for passing of Final Decree in terms of Pri., Decree,which was passed in her favour on 23-10-2021, with regard to the realization of suit amount. Hence you are here by summoned to appear either in person and through your counsel on 17-08-2023 at 10.30 A.M. before the above named Court. In default of your appearance, the above Petition will be heard and determined in your absence.
Sd/-
Sri. B. Kuppa Raju, B.Sc., B.L.,
Sri .B. Girish, B.Com., B.L.,
Advocates Palamaner.

యాజమాన్య పద్ధతులపై అవగాహన



ప్రజాశక్తి-పలమనేరు: ఉద్యానశాఖ ఆధ్వర్యంలో మామిడి పంటలో కోత అనంతరం యాజమాన్య పద్ధతులపై పలమనేరు మండలంలోని ఆర్డిఓ ఆఫీస్ మీటింగ్ భవనంలో కుప్పం, శాంతిపురం, రామకుప్పం, గుడిపల్లి, వి కోట, బైరెడ్డిపల్లి, పలమనేరు మండలాల రైతు భరోసా సిబ్బందికి బుధవారం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి డాక్టర్ డి.మధుసూధన రెడ్డి శాస్త్రవేత్త, కె.రాఘవేంద్ర డాట్ సెంటర్, చిత్తూరు వారు మామిడి పంటలో కోత అనంతరం యాజమాన్య పద్ధతులపై రైతు భరోసా సిబ్బందికి అవగాహన కల్పించారు. మామిడి పంటలో కోత అనంతరం చేపట్టే యాజమాన్య పద్ధతులపైనే పంట దశలో వచ్చే దిగుబడి ఆధారపడి ఉంటుందని తెలియజేశారు. మామిడి పంటలో సాగుఖర్చులు తగ్గించే విధంగా రైతులకు అవగాహన కలిగించాలని ఆర్బికె సిబ్బందికి తెలియచేశారు. పలమనేరు వ్యవసాయ సహాయ సంచాలకులు అన్నపూర్ణ దేవి, ఉద్యాన అధికారులు లక్ష్మి ప్రసూన, డింపు ప్రియ, మండలాల వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

నాడు-నేడు పనులను వేగవంతం చేయండి



ప్రజాశక్తి-సోమల: మండలంలో పాఠశాలల్లో ఫేస్ 2 కింద జరుగుతున్న నాడు- నేడు అభివద్ధి పనులను వేగవంతం చేయాలని ఎంఈవో-2 శివరత్నమ్మ, ప్రధానోపాధ్యాయులను కోరారు. బుధవారం స్థానిక మండల విద్యాశాఖ కార్యాలయంలో ఫేస్-2 కింద ఎంపిక కాకుండా నాడు- నేడు పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం పాఠశాలల్లో అభివద్ధి పనులను నాణ్యతతో వేగవంతంగా పూర్తిచేయాలని మండల అభివద్ధి అధికారి నాగరాజు కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE PALAMANER
O.S.NO. 03 OF 2021
BETWEEN:
K. Devarajulu ......Plaintiff
And:
K. Nagarathnamma and 8 others ....Defendants

NOTICE TO THE DEFENDANTS NO. 2,4,6 AND 7

To
2. K. Paramjyothi, aged about 42 years, W/o. Gangadhar and D/o. late. K. Shanmugam.
4. K. Gnananath, aged about 32 yeras, S/o. late K. Shanmugam.
Defendants No.2 and 4 are residing at Maszid Street, Baireddipalli Village, Post and Mandal, Chittoor District, A.P.
6. K. Dhanalakshmi, aged about 32 years, W/o. M. Chandra and D/o. late Varadarajulu.
7. K. Vinodh Kumar, aged about 30 years, S/o. late. Varadharajulu.
Defendants No. 6 and 7 are residing at Door.No.7/80/1, Javukupalyam, Baireddipalli Village, Post and Mandal, Chittoor District, A.P.
Whereas the plaintiff has instituted a suit against you for partition of the suit properties. You are hereby summoned to appear before the above said Hon'ble Court in person or by a pleader duly instructed and able to answer all material questions and the suit is posted to 07.08.2023 for your appearance. Take notice that, in default of your apperance on the day before mentioned the suit will be heard and determined and decided in your absence.
By order of the Hon'ble Senior Civil Judge Court, Palamaner
Sri. Dayasekhar, Advocate, Chittoor
Sri C.S.Ibrahim, Advocate, Palamaner
Advocates for plaintiff.

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE PALAMANER
I.A. NO. 12/2021, O.S.NO. 03 OF 2021
BETWEEN:
K. Devarajulu ......Petitioner/Plaintiff
And:
K. Nagarathnamma and 8 others ....Respondents/Defendants

NOTICE TO THE RESPONDENTS / DEFENDANTS NO. 2,4,6 AND 7

To
2. K. Paramjyothi, aged about 42 years, W/o. Gangadhar and D/o. late. K. Shanmugam.
4. K. Gnananath, aged about 32 yeras, S/o. late K. Shanmugam.
Defendants No.2 and 4 are residing at Maszid Street, Baireddipalli Village, Post and Mandal, Chittoor District, A.P.
6. K. Dhanalakshmi, aged about 32 years, W/o. M. Chandra and D/o. late Varadarajulu.
7. K. Vinodh Kumar, aged about 30 years, S/o. late. Varadharajulu.
Respondents No. 6 and 7 are residing at Door.No.7/80/1, Javukupalyam, Baireddipalli Village, Post and Mandal, Chittoor District, A.P.
Whereas the Petitioner/Plaintiff has instituted a petition/suit against you for partition of the petition/suit properties. You are hereby summoned to appear before the above said Hon'ble Court in person or by a pleader duly instructed and able to answer all material questions and the suit is posted to 07.08.2023 for your appearance. Take notice that, in default of your apperance on the day before mentioned the petiton/suit will be heard and determined and decided in your absence.
By order of the Hon'ble Senior Civil Judge Court, Palamaner
Sri. Dayasekhar, Advocate, Chittoor
Sri C.S.Ibrahim, Advocate, Palamaner
Advocates for plaintiff.

మహిళ హత్య కేసులో ముద్దాయి అరెస్ట్



ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: తవణంపల్లి మారెడుపల్లిలో గత నెల 11వ తేది గుర్తు తెలియని వ్యక్తులు ఒంటరిగా నివాసం ఉన్న అనసూయ్యను హత్య చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసిన తవణంపల్లి పోలీసులు అదే గ్రామానికి చెందిన శంకర్నాయక్ ప్రస్తుతం బెంగుళూరులో చిన్నచిన్న కాంట్రాక్టులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు, జల్సాకు అలవాటు పడిన శంకర్నాయక్ ఒంటరిగా మహిళను హత్యచేసి ఆమె ఒంటిపై నగలను దోచుకున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ మేరకు శంకర్ నాయక్ను బుధవారం అరెస్టు చేసి రిమాండ్కు తరలించారు. నిందితుడి నుండి బంగారు నగలు, ద్విచక్రవాహాన్ని స్వాధీనం చేసుకున్నారు.

'అందరూ కలిసి పార్టీని ముందుకు తీసుకెళ్దాం'



ప్రజాశక్తి-పాలసముద్రం: మనమందరం కలిసి పార్టీని ముందుకు తీసుకెళ్లాలని వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి శివప్రకాష్ రాజు అన్నారు. బుధవారం పాలసముద్రం హరిజనవాడలో శివప్రకాష్ రాజు పర్యటించారు. సీనియర్ నాయకులు మురుగేషన్, జగన్నాథంలను కలిసి అందరం కలిసికట్టుగా వైసిపి గెలుపుకు కషి చేయాలని, రాబోయే ఎన్నికల్లో వైసిపి గెలుపును ఎవరు అడ్డుకోలేరని ఆయన అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మురుగేష్, తదితరులు పాల్గొన్నారు.

గుడి నిర్మాణానికి భూమిపూజ



ప్రజాశక్తి-కార్వేటినగరం: కార్వేటినగరం మండలం కెపి.అగ్రహారం పంచాయతీలో అభివద్ధి పనులు ఉపముఖ్యమంత్రి కే. నారాయణస్వామి సహాయ సహకారంతో ఎంపీపీ లతబాలాజీ నాయుడు చొరవతో అభివద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని సర్పంచ్ కామసాని శేఖర్రెడ్డి తెలిపారు. బుధవారం కేపీ అగ్రహారం బీసీ కాలనీలో శ్రీమహంకాళి అమ్మవారి గుడి నిర్మాణానికి భూమిపూజ చేశారు. అనంతరం అయన మాట్లాడుతూ గుడికి సంబంధించి పది లక్షల రూపాయలు ఉప ముఖ్యమంత్రి మంజూరు చేసినట్లు తెలిపారు. వైసీపీ మండల అధ్యక్షులు శేఖర్రాజు, సర్పంచ్ ధనుంజయ వర్మ, మాజీ ఎంపీటీసీ చిన్నబామండడి పాల్గొన్నారు.

IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE CUM JFCM OF NAGARI
O.S.NO.97 OF 2021
BETWEEN:
ANDHRA BANK NOW UNION BANK OF INDIA, NAGARI BRANCH
REPRESENTED BY ITS SENIOR BRANCH MANAGER ......PLAINTIFF
AND:-
1. S. PORKODI
2. D. JAYACHANDRA REDDY ......DEFENDANTS

SUIT SUMMONS TO THE 1ST DEFENDANT
TO 1ST DEFENDANT
S. PORKODI,
W/o N. SELVAM,
D.NO. 8-302,
ANAM LALITHA STREET,
NAGARI TOWN, POST & MANDAL,
CHITTOOR-DISTRICT, A.P.
Please Take Suit Summons that the above suit is Posted for your Appearance On: 23-08-2023 at 10.30 A.M before the Junior Civil Judge Court, Nagari. If you failed to appear before the above said Court ON : 23-08-2023 at 10.30 A.M the Matter will be decided on Exparte.
BY ORDER OF THE COURT.
H. VENKATRAJU, M.A., B.L.,
ADVOCATE FOR PLAINTIFF,
PUTTUR

ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు, కుప్పం
E.A. NO. 8/2023, E.P.NO. 3/2018
O.S.NO. 72 / 2000
మధ్యన: 1. జయమ్మ(died) by L.Rs.
2. మునస్వామి(died) by L.Rs.
3. ఉమా మరియు ఇతరులు ....డిక్రీ పొందినవారు
మరియు
1. వెంకటేశు
2. సాలమ్మ .....రెస్పాండెంట్ జె.డి.ఆర్స్

రెస్పాండెంట్ జె.డి ఆర్స్కు నోటీసులు ఆర్డర్ 21 రూల్ 35 క్రింద

1). వెంకటేశు తండ్రిపేరు : పెద్ద తిమ్మయ్య
2). సాలమ్మ భర్తపేరు : వెంకటేశు
ఇరువురును దాశేగౌనూరు గ్రామము మరియు పోస్టు, కుప్పం మండలం.
పై తెలిపిన డిక్రీ దారులు పైన తెలిపిన కోర్టునందు ఈ క్రింద కనబరచిన షెడ్యూళు దాఖల ఇల్లును స్వాధీనము ఇప్పించవలెనని ఎక్సిక్యూషన్ ఫిటిషన్ ను దాఖలు చేసి యున్నారు. కోర్టు వారు సదరీ ఎక్సిక్యూషన్ ఫిటిషన్ నందు ఆర్డర్ 21 రూల్ 35 క్రింద నోటీసులు జారీ చేయమని ఉత్తర్వులు ఇచ్చియున్నారు. సదరు ఎక్సిక్యూషన్ ఫిటిషన్ను 09.08.2023 వ తేదికి వాయిదా వేసియున్నారు. కావున మీరు పైన తెలిపిన వాయిదా తేదికి కోర్టునందు హాజరై మీకు గల ఆక్షేపణలు ఏమైన వుంటే కోర్టువారికి తెలుపుకొన వచ్చును. లేనిచో మీ నుండి ఎటువంటి అభ్యంతరం లేదని తీర్మానించి తదుపరి చర్య తీసుకొనబడునని తెలియజేడమైనది.
వాయిదా :09-08-2023

షెడ్యూలు

చిత్తూరు రిజిస్ట్రేషన్ జిల్లా, కుప్పం సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా, కుప్పం మండలం దాశేగౌనూరు గ్రామ పంచాయిత్ చేరిన దాశేగౌనూరు గ్రామములోని పెంకుల ఇల్లు ఇంటి నెం.సి-46, కొలతలు: తూర్పు పడమర 30 అడుగులు, ఉత్తరం దక్షిణం 40 అడుగులు ఇందుకు చెక్కుబంది:
తూర్పు : పోతలప్ప ఇల్లు మరియు ఖాళీ జాగా,
పడమర : పున్నలప్ప ఖాళీ జాగా,
ఉత్తరం : గూకప్ప అనే తిమ్మప్ప ఖాళీ జాగా,
దక్షిణం : అబ్బయ్య యొక్క ఇల్లు మరియు ఖాళీ జాగా.
ఇట్లు,
యస్. మురుగన్, బి.ఎ., ఎల్.ఎల్.బి.,
న్యాయవాది, కుప్పం.